# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.07.12.2018.**

## చట్టవ్యతిరేకంగా బస్సులలో తరలిస్తున్న ఖైనీ ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఐదుగురు వ్యక్తులు అరెస్టు

***నిందితుని వద్ద నుండి రూ.3.20 లక్షల విలువ కలిగిన ఖైనీ ప్యాకెట్లు, సెల్‌ఫోన్‌లు-3 మరియు నగదు రూ.11,000 స్వాధీనం***

విజయవాడ నగరంలో గుట్కా, ఖైనీ అక్రమంగా తరలిస్తున్న వారిపై విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై కమీషనరేట్ పరిధిలో ముఖ్యమైన షాపులపై విజయవాడ పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో బస్సులలో ఖైనీ ప్యాకెట్‌లను తరలిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు విజయవాడ టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారు తన సిబ్బంది కలసి విజయవాడ, కృష్ణలంక, రాజీవ్ గాంధీ మార్కెట్ సమీపంలో విశాఖపట్నం నుండి వస్తున్న ఆర్.టి.సి బస్సులో భారీగా తరలిస్తున్న ఖైనీ ప్యాకెట్‌లను స్వాధీన పరుచుకుని, వాటిని విజయవాడ నగరానికి తీసుకుని రావడానికి కారణమైన ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.3.20 లక్షల విలువ చేసే ఖైనీ ప్యాకెట్‌లను, సెల్‌ఫోన్‌లు-3 మరియు రూ.11,000 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...విజయవాడ, నున్న ప్రాంతానికి చెందిన వంగవల్లి సుధీర్(28), యనమలకుదురుకు చెందిన సత్యవరపు శ్రీనివాసరావు(36), రామకృష్ణాపురానికి చెందిన తుమ్మల కళ్యాణ్ కుమార్(30) ముగ్గురు కలసి గత కొంత కాలంగా ఖైనీ, గుట్కా వ్యాపారం చేస్తున్నట్లు వీరు ఒరిస్సా, బరంపూర్, బెంగుళూరు నగరాలనుండి ఆర్.టి.సి బస్సులలో మరియు ట్రావెల్ బస్సులలో నిషేదించబడిన ఖైనీ ప్యాకెట్‌లను విజయవాడ నగరానికి తీసుకుని వచ్చి విజయవాడ, పి.ఎన్.టి కాలనీకి చెందిన శ్రీరామ్ వెంకట మస్తాన్ రావు(57), అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన షేక్ సాజహాన్(30)ల సహకారంతో విజయవాడ పరిసర ప్రాంతలలో ఖైనీ ప్యాకెట్‌లను విక్రయిస్తు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ వీరు సొంత లాభాలను గడిస్తున్నారు.

ఈ క్రమంలో ది.07.12.2018న విశాఖపట్నం నుండి వస్తున్న ఆర్.టి.సి బస్సులో ఎవరికీ అనుమానం రాకుండా ఖైనీ ప్యాకెట్‌లను నిత్య అవసర వస్తువుల మాదిరిగా ప్యాక్ చేసి వాటిని బస్సులో ఎగుమతి చేసి విజయవాడ తీసుకుని వస్తుండగా విజయవాడ కమీషనర్స్ టాస్క్‌ఫోర్సు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు దాడి చేసి వాటికి సంబందిచిన ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఖైనీ ప్యాక్‌ట్‌లను స్వాధీన పరుచుకుని, తగు చర్య నిమిత్తం కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగింది. ఇటువంటి నిషేదించిన ఖైనీ, గుట్కా ప్యాకెట్‌లను అమ్మిన, కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు తెలియజేసినారు.

విజయవాడ నగరంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక పనుల గురించి ఎవరికైనా సమాచారం ఉన్న యెడల పోలీస్ కంట్రోల్ రూమ్ నెం. 2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4వ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, "చేరువ" నేర నియంత్రణ అవగాహన రథం లేదా మీ దగ్గరలో ఉన్న ఇంటర్‌సెప్టర్ వాహనంలో విధులు నిర్వహిస్తు సిబ్బందికి గానీ లేదా టాస్క్‌ఫోర్స్ కార్యాలయం ల్యాండ్‌లైన్.0866 2575235కు గాని సమాచారం అందిస్తే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియజేయడమైనది.

--xx--